# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


సోమవారం 19 ఫిబ్రవరి 2024


## విద్యారంగంపై చిన్నచూపు తగదు

**సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలి**

తపస్ రాష్ట్ర కార్యదర్శి సింగోజి జనార్ధన్





వివరాలు 4లో


## కల్తీ కల్లు కలకలం

- కల్లు సీసాలో ఎరుపు రంగు తో ఖంగు తిన్న బాధితుడు.
- వెంటనే కల్లు సీసాను పడబోసిన యజమాని వైనం.
- అధికారులు వచ్చే సరికి అప్రమత్తమైన దుకాణం యజమాని
- సీఐ కి తెలియజేస్తానని ఎక్సైజ్ కానిస్టేబుల్.
- దుకాణానికి వచ్చి నేనేమి.చేయాలని ససేమిరా చెప్పిన కానిస్టేబుల్.
- వివరణకై సీఐ కి ఫోన్ చేసినా స్పందించని అధికారి.
- కల్తీ కల్లు పై వెల్లువెత్తుతున్న విమర్శలు.






వివరాలు 8లో


## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు

### సర్వే నంబరు 44లో ఏం జరుగుతుంది




వివరాలు 4లో




## గ్రామాల అభివృద్ధే... ప్రభుత్వ ధ్యేయం



### విద్యతోనే మార్పు సాధ్యం

- ప్రతి పౌరునికి మెరుగైన వైద్య సదుపాయాలను కల్పిస్తాం
- రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



మెదక్ / టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్. ఎల్లంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు శంకుస్థాపచేశారు. టేక్మాల్ మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్ల, బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. టేక్మాల్ మండలంలో పలు అభివృద్ధి సంక్షేమ పనులకు శంకుస్థాపన చేశారు .ఈ పర్యటనలో భాగంగా టేక్మాల్ మండల కేంద్రంలో కేజీబీవీ స్కూల్ , మోడల్ స్కూల్, గురుకుల ఆశ్రమ పాఠశాలలో పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు గత 12 సంవత్సరాల క్రితం ప్రారంభించిన కేజీబీవీ పాఠశాల మోడల్ స్కూల్ భవనాల మరమ్మత్తుల కోసం, మౌలిక సదుపాయాల కోసం, స్కూల్ విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనా కల్పించడంలో గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు .కేజీబీవీ పాఠశాల భవనం మరమ్మతుల కోసం 70 లక్షల రూపాయల తో శంకుస్థాపన చేశారు, వీటితోపాటు అదనంగా పాఠశాల అభివృద్ధికి ఒక కోటి 50 లక్షల రూపాయల అదనపు నిధులను మంజూరు కు మంత్రి సానుకూలంగా స్పందించారు. మోడల్ స్కూల్ లో మౌలిక సదుపాయాల కల్పనకు 50 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. అలాగే పాఠశాల అదనపు తరగతి గదులు మౌలిక సదుపాయాల కల్పనకు ప్లే గ్రౌండ్ కు ఒక కోటి 50 లక్షల రూపాయల అదనపు నిధుల కేటాయింపు కు మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు . అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాల లో విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు మరో 35 లక్షల రూపాయలు నిధుల మంజూరు కు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి గ్రామ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు.


వివరాలు 8లో

# బొందాడ గ్రూప్ సంస్థల కార్పొరేట్ కార్యాలయాం ప్రారంభం





కాప్రా, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ విసీ సజ్జనర్, ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి బొందాడ గ్రూప్ సంస్థల కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రూప్ సంస్థల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు, అదేవిధంగా రానున్న రోజుల్లో సంస్థ దినదినాభివృాఎద్ధి చెందుతూ యువతకు ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బొందాడ రాఘువేంద్రరావు మాట్లాడుతూ.. 2012 లో బొందాడ గ్రూప్ సంస్థ ప్రారంభమైంది అన్నారు, టెలికాం, సోలార్ ప్రాజెక్టుల నిర్మాణంలో తాము ప్రధానంగా నిమగ్నమయ్యామన్నారు. ప్రతిభ కలిగిన యువతీ యువకులకు ఉద్యోగం కల్పించడం ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో బొందడ గ్రూప్ చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ భరతం సత్యనారాయణ, డైరెక్టర్ బొందడ నీలిమ, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, నాయకులు సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# ఆపన్న హస్తంగా శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి

## వైద్య చికిత్స కోసం పూజారి శ్రీధర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఆపదలో ఉన్న వారికి శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి ఆపన్న హస్తంగా అండగా నిలిచింది. అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల చుట్టు తిరుగుతు ఆర్థికంగా చితికి పోయిన పూజారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఆత్మ సైర్యాన్ని, ధైర్యాన్ని నింపింది. శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి గత అక్టోబర్లో ఆవిర్భవించి చాత్తాద శ్రీ వైష్ణవ కమ్యూనిటీ నందు ఆర్థికంగా వెనుకబడిన, వివిధ రకాల ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వారికి సాయం చేయడం వారి స్వంత సభ్యత్వపు ఆర్థిక వనరుల నుండి చేస్తు ఆ కుటుంబాలలో ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేసే కార్యక్రమంలో భాగంగా ఖమ్మం గోదాదేవి ఆలయం పూజారి రామాయణం శ్రీధర్ వారి సతీమణి గత ఆరు నెలలుగా అనారోగ్యంతో వివిధ ఆసుపత్రులలో వైద్య చికిత్సలకు ఆర్థికంగా లక్షల రూపాయలు ఖర్చు చేశారు. వైద్య ఖర్చులతో పాటు కుటుంబ పోషణ భారంగా మారడంతో పూజారి శ్రీధర్ ఆర్థిక సహాయం కోసం శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవా సమితి వారిని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న బాధ్యులు స్పందించి వారు వ్యక్తిగతంగా విరాళాలు అందించడమే కాక మానవతా విలువలకు నైతికతకు పట్టం గట్టె పెద్దల ఔదార్యంతో కొంత, రామానుజ ఫిలసఫికల్ ఫౌండేషన్ ట్రస్టు సేవా కార్యక్రమాలతో అందరి మన్ననలు పొందిన ట్రస్టు చైర్మన్ మాచవరం వెంకటేశ్వర్లు ట్రస్టు ద్వారా 10 వేల రూపాయల చెక్ ఇవ్వడమే కాక వారి వ్యక్తిగతంగా 5 వేల రూపాయలు, సూరిపల్లి రమేష్ 5వేలతో పాటు మరి కొందరి ద్వారా అందిన మొత్తం 33,116 రూపాయలను బాధిత దంపతులకు నిమ్స్ ఆసుపత్రిలో అందజేశారు. గత అక్టోబర్లో ఉచిత వివాహ పరిచయ వేదిక, గత నెలలో గార్ల వెంకన్న సన్నిదిలో పూజా స్వర్గియ మధు వైద్య చికిత్స కోసం 54 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారి అంత్యక్రియల్లో భాగస్వామ్యం వ హించినట్లు ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు తెలిపారు. పెళ్లి సంబంధాలు కుదుర్చే ప్రక్రియను వ్యాపారంగా మలుచుకున్న వారి బారి నుండి కమ్యూనిటీ అండగా నిలుస్తూ వ్యక్తిగత చొరవతో పెళ్లి సంబంధాలు కూడా కదర్చుడం జరిగిందని, ఈ నెల 21వ తేదీన వివాహ కానున్న చిరంజివి లక్ష్మి సౌభాగ్యవతి దీప్తి తండ్రి లేని అమ్మాయి పెండ్లి బోజనాలకు సేవా సమితి పక్షాన 10 వేల రూపాయలు అందిస్తున్నట్లు సభ్యులు వివరించారు. వివిధ సేవా కార్యక్రమాలతో చాత్తాద శ్రీ వైష్ణవ కుటుంబాల్లో సేవా సమితి ఆత్మ స్థైర్యాన్ని ధైర్యాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బోధనం పరాంకుశం, తిరునగరి నరసింహం, సుదర్శనం, నరేందర్, పట్లూరి వెంకటేశ్వర్లు, నక్షత్రం మధుకర్, రేబల్లి శ్రీకాంత్, రామానుజం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా రోగుల కోసం రెయిన్ బో విస్టాస్‌లో రక్తదాన శిబిరం





కూకట్ పల్లి మేజర్ న్యూస్,: సామాజిక సేవ చేయడంలో గేటెడ్ కమ్యూనిటీలలో నివసించే ప్రజలు ముందుండడం అభినందనీయమని కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రెయిన్ బో విస్టాస్ రాక్ గార్డెన్ లో తలసేమియా రోగుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు, కూకట్ పల్లి ఎస్ హెచ్ ఓ కృాఎష్ణమోహన్ ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా రోగుల కోసం రక్తదానం చేయడానికి నేటి యువత ముందుకు రావాలన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు.సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్లూరి శివప్రకాష్, ఉపప్రదాన కార్యదర్శి నామినేని శ్రీనివాస్, టి.రామ్ కిరణ్, ప్రమోద్ రెడ్డి, ఆర్.వి.ప్రసాద్, వంశీ,శ్రీపాద్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకుడు డిఎస్ఆర్ పుట్టినరోజు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ కాంగ్రెస్ నాయకుడు రాష్ట్ర టీపీసీసీ సెక్రెటరీ దాడిగ సందీప్ పుట్టినరోజు సందర్భంగా శనివారం రోజున పలువురు నాయకులు తన నివాసంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ సామల హేమ, ఎమ్మెల్యే కంటెస్టెడ్ కాంగ్రెస్ నాయకుడు ఆదం సంతోష్ కుమార్, నాయకుడు శంకర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 'తెలుగు వర్ధిల్లుతుంది'-నందిని సిధారెడ్డి

### 'తెలుగు భాషను బ్రతికించుకునేందుకు నేతలను నిలదీయాలి'-డా.ఏనుగు డిమాండ్

### 'భాషను బ్రతికించుకోవాలి'-నాళేశ్వరం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : మహతిసాహితీ కవి సంగమం–కవిసమ్మేళనం,పుస్తకావిష్కరణ సభ రవీంద్రభారతిలో జరిగింది.తె లుగు భాషను కవిత్వాన్ని బ్రతికిస్తున్న సామాజిక మాధ్యమాలను తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు నందిని సిధారెడ్డి అభినందించారు.మనతెలుగు భాషపై ఇతరభాషల దాడి ఉన్నా తట్టుకుని కొత్తభాషను తనలో కలుపుకుంటూ తెలుగు నిత్యనూతనమై సజీవంగా సాగుతుందని,తెలుగు వర్ధిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు.నైపుణ్యాలను పెంచుకుంటూ మంచి కవిత్వం సాహిత్యాన్ని కవులు సృష్టించాలని' నందిని। సూచించారు.,ప్రముఖ కవి నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ సంస్కృతం, ఉర్దూ భాషల వల్ల తెలుగు భాషకు నష్టం వాటిల్లిందని, ఇంగ్లీషు భాషతో మరింత నష్టం వాటిల్లిందని అన్నారు.మన భాషలో పలు అక్షరాలు ,శబ్దాలు, ఉచ్ఛారణ రాతలో,మాటల్లో కనుమరుగు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. కవి ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ భాషను తక్కువ చేసి చూడవద్దని, భాషవల్లే ఉమ్మడి ఏపీ,అనంతరం తెలంగాణ ఏర్పడింద న్నారు.ఇతర రాష్ట్రాలకు,దేశాలకు మన తెలుగు సాహిత్యం విస్తరించాలని,ప్రపంచసాహిత్యాన్ని పరిచయం చేసుకోవాలనిసూ చించారు. సరదాగాఏర్పాటైన వాట్సాప్గ్రూప్లు పరిణామం చెంది తెలుగు భాషారక్షణకు ఆయుధాలై నిలవాలని సూచించారు.నేతలను భాషగురించి నిలదీయాలని, మాతృభాషలో విద్యాబోధనకు డిమాండ్ చేయాలని కోరారు. సినిమా హీరోలకు ఉన్నట్లు తెలుగులో కూడా కవులు,రచయితలపేరున అభిమాన సంఘాలు ఇతర రాష్ట్రాల్లో ఉండటం విశేషమన్నారు. మహతిసాహితీ కవి సంగమం సభ్యులు వేణగోపాలరావు ,అడిగొప్పుల సదయ్యడి.జయలక్ష్మి, సుధాకొలచన,కురివి వెంకటకృష్ణ,డీఎస్వీ మహాలక్ష్మి,వరలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.పలు పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి కవులు తరలి వచ్చారు.

# శబరిమలలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

## నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేరళ రాష్ట్రం శబరిమలలోని శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామిని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ఆదివారం సాయంత్రం దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు తూము శ్రవణ్ కుమార్, నాయినేని తులసిరావు, గోనె శ్రీనివాస్ రావు, రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్‌లో భక్తుల సౌకర్యార్థం వాటర్ ట్యాంక్, రేకుల షెడ్ ,నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ శ్రీ ధ్యాన ఆంజనేస్వామి దేవాలయలో భక్తుల సౌకర్యార్థం ఆలయంలో చేపట్టిన పలు అభివృాఎద్ధి కార్యక్రమాలు అయిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు, టీన్స్ షెడ్డు, ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంటుకు ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమము నిర్వహించారు.30 లక్షల ఎండోమెంట్ నిధులతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, 20 లక్షల దాతల విరాళాలతో రేకుల షెడ్డు, తాగు నీటి సరఫరా శుద్ధి కేంద్రాన్ని నిర్మించారు.కార్యక్రమములో ఆలయ ఈవో శ్రీనివాస శర్మ, చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ధర్మకర్తలు బబ్బూరి ఆనంద్ గౌడ్ , చాతిరి మధు సాగర్, సతీష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, బి. అంజిరెడ్డి, శైలజ, చేగొని సురేష్ గౌడ్, మేకల యాదగిరి, మేక సురేందర్ రెడ్డి, చీర తిరుమలేష్, బిల్లకంటి కిరణ్ కుమార్ మరియు దాతలు బసిగుడెం జంగా రెడ్డి, గార్లపాటి పురుషోత్తం, మంచుకొండ సురేందర్ గుప్త, రాజు వేగేశ్న ఫౌండేషన్ ప్రతినిధులు మరియు అర్చకులు పి శంకర్ శర్మ, అనంత రామ శర్మ, అంబ ప్రసాద్ సంతోష్ శర్మ సిబ్బంది బి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీస్ టెలిఫిల్మ్స్ లిమిటెడ్. లవ్, ఔర్ ధోఖా 2ని నిర్మాణ పనులు ప్రారంభం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: బాలాజీ మోషన్ పిక్చర్స్, బాలాజీ టెలిఫిల్మ్స్ లిమిటెడ్ యొక్క విభాగమైన, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న లవ్, సెక్స్ లవ్ , ఔర్ దొఖా 2 త్వరలోనే ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు . ప్రేక్షకులలో ఈ చిత్రం కోసం హైప్ చేయబడిన ఉత్సాహం మధ్య, మేకర్స్ అధికారికంగా షూట్ ప్రారంభమైనట్లు ప్రకటించినప్పుడు ఉత్సాహం పెరిగింది. ఇప్పుడు, ఉల్లాసాన్ని పెంచడానికి, మేకర్స్ కొత్త విడుదల తేదీని 19 ఏప్రిల్ 2024ని వెల్లడిస్తూ విపరీతమైన చమత్కారమైన మోషన్ పోస్టర్‌ను విడుదల చేసారు. బాలాజీ టెలిఫిల్మ్స్ లిమిటెడ్ టెలివిజన్, సినిమా మరియు డిజిటల్ కంటెంట్ ప్రొడక్షన్‌లో పనిచేస్తున్న భారతదేశంలోని ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ కంపెనీలలో ఒకటి. కంపెనీ, శ్రీమతి శోభాకపూర్ మరియు శ్రీమతి ఏక్తా ఆర్ కపూర్ యొక్క సారథ్యంలో, రెండు దశాబ్దాలుగా టెలివిజన్ కంటెంట్ పరిశ్రమలో మార్కెట్ నాయకత్వాన్ని ఆస్వాదిస్తూ, కళా ప్రక్రియలు మరియు లక్ష్య సమూహాలలో కంటెంట్ సృాఎష్టికి ఆదర్శప్రాయమైన ట్రాక్ రికార్డ్‌ను కలిగి ఉంది.

## 'డీఎస్‌పి కాదు డీఎన్‌ఏ'-నళిని

### రవీంద్రభారతిలో ఆర్యసమాజం మహాసభ

### బ్రహర్షి దయానంద సరస్వతి 200వ జయంతి సభ

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః మహర్షి దయానంద సరస్వతి 200వ జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని 'మాతా డి.నళిని ఆచార్య' పేర్కొన్నారు.ఆదివారం నిజాంకాలేజీ నుండి రవీంద్రభారతి వరకు రెండు తెలుగు రాష్ట్రాల ఆర్యసమాజం భక్తులు ర్యాలీ నిర్వహించారు.అనంతరం బృహద్‌సభ జరిగింది.రెండేళ్ళపాటు ఈ జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా జరుగుతాయని మాతా నళిని పేర్కొన్నారు.డా.ధర్మతేజ,వినయ్ ఆర్య(ఢిల్లీ) ఈ సభలో అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమసమయంలో డీఎస్పీగా ఉన్న నళిని తన ఉద్యోగానికి రాజీనామా చేసారు.ఇటీవల నళినిని ఉద్యోగానికి తిరిగి రమ్మని సీఎం రేవంత్‌రెడ్డి కోరగా ఆధ్యాత్మిక మార్గంలో తాను ఉన్నట్లు నళిని పేర్కొనడం విశేషం.వీవైపీఎస్(వేద,యజ్ఞం పరిరక్షణ సంఘం)వ్యవ స్థాపకు రాలుగా నళిని బాధ్యతలు నిర్వహిస్తున్నారు.అంతర్జాతీయ స్థాయిలో వేదవిజ్ఞాన వేదవిద్యాకేంద్రంను గ జ్వేల్‌ల్లో తాను ఏర్పాటుచేయాలనే సంకల్పం ఉందని నళిని పేర్కొన్నారు.తాను 'డీఎస్పీ నళిని' కాదని ' మాతా డి.నళిని ఆచార్య'(డీఎన్‌ఏ)అని పేర్కొన్నారు.రూ.20కోట్లు ఫండ్ సీఎం రేవంత్ రెడ్డి ప్రభు త్వం తమ సంస్థకు విరాళం ఇవ్వాలని తాను సీఎంను కోరానని తెలిపారు. ఒకటి న్నర నెల అవుతున్నా ప్రభుత్వం నుండి ప్రతిస్పందన లేదన్నారు.ఆత్మని తనలో పెట్టుకుని దేహం జీవన యానం చేస్తున్నప్పుడు సరైన మార్గనిర్ధేశనం కావాలంటే ఆత్మజ్ఞానం–ఆధ్యాత్మిక జ్ఞానం అవసరమని నళిని పేర్కొన్నారు.ధర్మ,అర్థ ,కామ ,మోక్ష సాధనలో ఆధ్యాత్మిక మార్గం అవసరమన్నారు.గో బ్యాక్ టు వేదాస్ –ఇది తమ నినాదమన్నారు.సనాతన ధర్మం –వేదం,యజ్ఞమన్నారు.వేదమంత్రాలకు తాత్పర్యంగా సత్యార్థప్రకాశ్ ఉంటుందన్నారు. కలియుగంలో అవతరించిన' బ్రహ్మర్షి' దయానందుడు అని నళిని పేర్కొన్నారు.

## డబ్ల్యుబీఏఎఫ్‌లో సీనియర్ అసోసియేట్‌గా నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌కు ఆహ్వానం



హైదరాబాద్, మేజర్ న్యూస్ :హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్థాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ వరల్డ్ బిజినెస్ ఏంజిల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్ (డబ్ల్యుబీఏఎఫ్) తాలూకా ఎంటర్‌ప్రెన్యూర్స్ గ్రూప్‌లో డిప్లమసీ ఇన్ యాక్షన్‌లో సీనియర్ అసోసియేట్‌గా ఉండేందుకు ఆహ్వానం అందింది. వరల్డ్ బిజినెస్ ఏంజిల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ బేబర్స్ అల్తుంటాస్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌కు స్వయంగా ఆహ్వానాన్ని అందించారు. వరల్డ్ బిజినెస్ ఏంజిల్స్ ఏంజిల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్ అనేది జీ20 గ్లోబల్ పార్టనర్‌షిప్ ఫర్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ (జీపీఎఫ్ఐ) అనుబంధ భాగస్వామి. సీనియర్ అసోసియేట్‌గా సహకారాన్ని పెంపొందించడం, గ్లోబల్ బిజినెస్ లో సానుకూల మార్పులో నడిపించడం ఉంటాయి. ఈ సందర్భంగా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక సంస్థలోనికి సభ్యుడిగా ఆహ్వానించినందుకు కృాఎతజ్ఞతలు తెలిపారు. డబ్ల్యుబీఏఎఫ్ సభ్యులుగా బేబర్స్ అట్లుంటాస్‌తో సహకరించేందుకు ఎదురు చూస్తున్నానన్నారు. గ్లోబల్ బిజినెస్లో సానుకూల మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నానని తెలిపారు. విశిష్ట ఆలోచనాపరులు ఉన్నది ఈ వరల్డ్ బిజినెస్ ఏంజిల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్. ఉత్తర మాసిడోనియా 4వ అధ్యక్షుడు ప్రొఫెసర్ జార్జ్ ఇవనోవ్, క్రొయేషియా 3వ అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ ఎస్సీ ఇవో జోసిపోవిక్, గినియా మాజీ ప్రధాన మంత్రి, ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక మండలి మాజీ ఉపాధ్యక్షుడు లాన్సనా కౌయాటే, థాయిలాండ్ మాజీ ఉప ప్రధానమంత్రి ప్రొఫెసర్ యంగ్యూత్ యూత్వాంగ్, పోర్చుగల్ మాజీ ఉప ప్రధాన మంత్రి, విద్యా మంత్రి ఆంటోనియో శాంటోస్, కొసోవా మాజీ ఆర్థిక మంత్రి ప్రొఫెసర్ హైక్మేట్ బజ్రామి, కాంగో ఎస్ఎంఈ అభివృాఎద్ధి మాజీ మంత్రి వైనీ అడిలైడ్ మౌగనీ, అల్బేనియాలోని ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రక్షణ కోసం మాజీ మంత్రి ఎడ్వర్డ్ షాల్సీ, ఘనా టూరిజం మంత్రి డాక్టర్ ఇబ్రహీం మొహమ్మద్ అవల్, కోస్టా రికా మాజీ విదేశాంగ మంత్రి మాన్యుయెల్ ఏ గొంజాలెజ్–సాన్జ్, ట్యునీషియా మాజీ డిజిటల్ ఎకానమీ మంత్రి నూమనే ఫెహ్రీ, సింగపూర్ మాజీ పార్లమెంటు సభ్యుడు ప్రొఫెసర్ ఇంద్రజిత్ సింగ్ తదితరులు కలరు. వరల్డ్ బిజినెస్ ఏంజిల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్ గురించిడబ్ల్యుబీఏఎఫ్ అనేది జీ20 గ్లోబల్ పార్టనర్‌షిప్ ఫర్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ (జీపీఎఫ్ఐ) అనుబంధ భాగస్వామి. స్టార్టప్‌లు, స్కేలప్‌లు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, ఎస్ఎంఈల కోసం వినూత్న ఆర్థిక సాధనాలను ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో లింగ సమానత్వం, మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించనుంది. తద్వారా ప్రపంచ ఆర్థిక అభివృాఎద్ధికి సాధికారత కల్పించడానికి కట్టుబడి ఉన్న సంస్థ ఇది.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

### గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ప్రతినిధుల వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రపంచంలో పేరుకుపోతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో ప్రకృాఎతి ప్రమాదకరంగా మారుతుందని గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రహమాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో సంస్థ ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన కల్పించేందుకు మార్చి 5న రవీంద్రభారతిలో అంతర్జాతీయ శాంతి సదస్సును నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల్లోని ప్రముఖులు హాజరుకానున్నారు అని చెప్పారు. తమ సంస్థ జమ్మూ అండ్ కాశ్మీర్ రాష్ట్రంలో 180 కాలేజెస్, స్కూళ్లలో 3.5 లక్షల మంది విద్యార్థులు, విద్యావంతులకు అవగాహన కల్పించామని అన్నారు ప్రస్తుతం తాము రాజస్థాన్లోని జైసల్మేర్ ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఎలక్ట్రానిక్ వ్యర్థాల పట్ల అవగాహన లేకపోవడంతో మానవులు తినే పదార్థాలలో కలిసి అనారోగ్య పరిస్థితులు కల్పిస్తున్నాయని అన్నారు. వీటి పట్ల అప్రమత్తత లేకుంటే మానవజాతి మనుగడ భవిష్యత్తులో ప్రమాదంలో పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. సంస్థ ప్రధాన కార్యాలయం జమ్మూ రాష్ట్రంలో ఉందని, ప్రస్తుతం తాము హైదరాబాద్ కేంద్రంగా కూడా తమ కార్యక్రమాలు ప్రారంభించామని తెలిపారు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నాయనంపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఫాతిమాజీ, మహిళా సాధికారత విభాగ ప్రతినిధి డాక్టర్ శివ పావని లను నియమించినట్లు డాక్టర్ రెహమాన్ పేర్కొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో చేరిన నూతన నర్సింగ్ ఆఫీసర్లను అభినందించిన సూపరింటెండెంట్ డా. బి.నాగేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక సుదూర ప్రాంతాలనుంచి ఉస్మానియా ఆసుపత్రికి చేరిన పేద రోగులకు మానవతాధృక్పథంతో స్పందించి, వైద్య సేవలు అందించాలని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిన నర్సింగ్ ఆఫీసర్లకు నియామక పత్రాలను అందజేసిన నర్సింగ్ ఆఫీసర్లలో, ఉస్మానియా ఆసుపత్రిలో ఖాళీగానున్న 137 మంది నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులకుగాను 115 మంది కొత్తగా నర్సింగ్ ఆఫీసర్లు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ ప్రత్యేకంగా తన కాన్ఫరెన్స్‌లో నూతనంగా విధుల్లో చేరిన నర్సింగ్ ఆఫీసర్లతో పరిచయ కార్యక్ర మాన్ని నిర్వహించారు. అనంతరం వారినుద్దేశించి డా. బి. నాగేందర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో ఓర్పు సహనంతో విధులు నిర్వహించి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, రోగులనుంచి తగిన ఆదరణను చూరగొనాలన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రికివచ్చే రోగుల ను అక్కున చేర్చుకుని,వైద్య సేవలు అందిం చాలన్నారు. రోగి సహాయకులపట్ల ఏమాత్రం ఛీదరించుకోరాదని ,వారితో అప్యాయంగా పలకరించి,వారిలో మరింత మనోధైర్యాన్ని నింపేందు కు తోడ్పడాలన్నారు. కొత్తగా విధుల్లో చేరిన నర్సింగ్ ఆఫీసర్లు నిత్యం క్రమశిక్షణ,సమయ పాలనను పాటించి, ఉస్మానియా ఆసుపత్రి పేరు,ప్రతిష్టలను నిలబెట్టుకునేవిధంగా వ్యవహారించవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నర్సింగ్ ఆఫీసర్లు విధి నిర్వహ ణలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహారించిన, సమయం పాలనను పాటించకపోతే,వారిమీద కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లో చేరిన నర్సింగ్ ఆఫీసర్లకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ వారికి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజే శారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ. డా. సాయిశోభ,ఆర్.ఎం.ఓ. అనురాధ, గ్రేడ్–1 నర్సింగ్ సూపరింటెండెంట్ సుజాత రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంపై చిన్నచూపు తగదు

## సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలి

తపస్ రాష్ట్ర కార్యదర్శి సింగోజి జనార్దన్




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నూతన ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎలాంటి కృషి చేయలేదని తక్షణమే ఆ దిశగా ప్రయత్నం చేసి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బిల్లుకు ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగోజి జనార్దన్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక శిశుమందిర్ లో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం రోజున నిర్వహించిన తపస్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి సింగోజి జనార్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఇప్పటివరకు ఎలాంటి ప్రయత్నం చేయలేదని అన్నారు. 317 బాధితులు ప్రతిరోజు నరకయాతన అనుభవిస్తున్నారని వారి సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల సందర్భంగా చెప్పినటువంటి ప్రభుత్వం ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి ప్రయత్నం చేయలేదని అన్నారు. వచ్చే నెల నుండి పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయుల స్థానంలో వారిని స్థానిక జిల్లాలకు తీసుకురావడానికి వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. బదిలీలు, పదోన్నతులు లేక ఉపాధ్యాయులు తీవ్ర నిరాశలో ఉన్నారని, ఉద్యోగ జీవితంలో ఒక్క పదోన్నతి కూడా లేక పదవి విరమణ చేయాల్సిన పరిస్థితి ఉపాధ్యాయులను మనోవేదనకు గురిచేస్తుందని, వెంటనే బదిలీలు, పదోన్నతులు కల్పనకు కృషి చేసి ఉపాధ్యాయులు సంతృప్తితో పదవి విరమణ చేసే పరిస్థితులను కల్పించాలని కోరారు. నెల రోజుల్లోనే పిఆర్సి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి మూడు నెలలైనా స్పందన లేదని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న మూడు డి ఏ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. త్వరలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోడు కంటే ముందే ఈ సమస్యలు పరిష్కారాన్ని ప్రారంభించాలని, ప్రభుత్వం ఎన్నికల కోడ్ పేరుతో సమస్యలను దాటవేయడం తగదని అన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయకపోతే ఉద్యోగ ఉపాధ్యాయుల ఆగ్రహానికి గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు పబ్బతి శ్రీనాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి శివకుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల మురళి జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు

## సర్వే నంబరు 44లో ఏం జరుగుతుంది



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం పరిధిలోని బొల్లారం పురపాలక సంఘంలో 44 సర్వే నెంబర్ లో కొందరు వ్యక్తులు చేపట్టిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ,హుడా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.44 సర్వే నెంబర్ లో అక్రమ నిర్మాణాలు పట్టపగలే జరుగుతున్న స్థానికుల ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలని అధికారులు కాపాడాల్సింది పోయి నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తున్నారని కబ్జాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థుల నైపుణ్యాలను వెలికి చేయడానికి వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుంది

## జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్

జిన్నారం మేజర్ న్యూస్:విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం బొల్లారం పురపాలక సంఘం లోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో నర్సరీ, యల్ కె జి, యు కె జి విద్యార్థులకు జరిగిన మెట్రిక్ మేళ, వైజ్ఞానిక ప్రదర్శనకు వారు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల వారి వారి వయసులకు అనుగుణంగా నైపుణ్యాలను వెలికి తీయడానికి ఆచరణాత్మకంగా తెలియజేయడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోడానికి ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో దోహదం చేస్తాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్, కో ఫౌండర్ స్మిత భోగరాజు, వైస్ ప్రిన్సిపాల్ డి. నాగమణి,ఉపాధ్యాయ బృందం తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధి అవకాశాలతో యువత ముందడుగు

: కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:యువత స్వయం ఉపాధి అవకాశాల వైపు ముందడుగు వేయడం అభినందనీయమని కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వై ఎస్ ఆర్ కాలనీకి చెందిన చక్రపాణి ఏర్పాటు చేసుకున్న ధనలక్ష్మి పిండి గిర్నినీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..యువత తల్లిదండ్రులకు భారం కాకుండా వారి కాళ్లపై వారే నిలబడుతూ కుటుంబానికి అండగా నిలుస్తున్నరన్నారు. స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటూ ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. కష్టపడి పని చేస్తూ ఆదాయ మార్గాల వైపు పయనించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ , చంద్రయ్య, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మున్సిపల్ నాయకులు రాజు (మాజీ ఎంపీటీసీ), చంద్రారెడ్డి , కాలనీ వాసులు భాస్కర్ రెడ్డి, నర్సింహులు , శ్రీను, రామాచారీ, లక్ష్మణ్ రావు, రమేష్ , రాజు , అశోక్ , సూర్యనారాయణ, నిర్వాహకులు వీరు, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాస్టర్ మైనీడ్స్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవం..




దుబ్బాక / సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్థానిక దుబ్బాక మున్సిపల్ లో గల ది మాస్టర్ మైనీడ్స్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవం శనివారం రోజున ఘనంగా జరిగింది.. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ రాజు సంగని మాట్లాడుతూ దుబ్బాక లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులు బాల్యం నుంచే ఇష్టం తో చదివి మంచి భావి భారత పౌరులుగా రాణించాలని కోరారు. అనంతరం దుబ్బాక మున్సిపల్ ఛైర్పర్సన్ వనితభూమ రెడ్డి మాట్లాడుతూ చదువు తో పాటు సంస్కారం నేర్చుకోవాలని సూచించారు.దుబ్బాక ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ విద్య మాస్టర్ మైండ్స్ ద్వారా అందడం ఆనందంగా ఉందని అన్నారు.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు.. బిగ్ బాస్ ఫేమ్ టాస్టీ తేజా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆస యాదగిరి , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రంజాన్ పవిత్ర మాసంపై...

# సన్నాహక తంజీమ్ సమావేశం

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మరో 20 రోజుల్లో ప్రారంభం కానున్న రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని సిద్దిపేట తంజీమ్ ఉల్ మసాజిద్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశంను ఆదివారం రోజున నిర్వహించారు.. ఈ సందర్భంగా తంజీమ్ అధ్యక్షుడు గౌస్ మొయినోద్దీన్,అధ్యక్షుడు ఆసీఫ్ మాట్లాడుతూ ముస్లిం లకు పవిత్ర మాసమైన రంజాన్ నెల మరో 20 రోజుల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆ యా మస్జిద్ లకు సంబంధించి షోరా లు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయలన్నారు. అలాగే ఖబ్రస్తాన్ లో శుభ్రత, మస్జిద్ లకు లైటింగ్,ఈద్గాహ్ మైదానంలో శుభ్రత గురించి ప్రధానంగా చర్చించారు. అలాగే ఆయా వార్డులో ఉన్న మస్జిద్ లపై సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు మస్జిద్ షోరా లు. తదితరులు పాల్గొన్నారు.

# 20న జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నెహ్రూ యువ కేంద్ర జాతీయ యువజన పార్లమెంటు ఉత్సవాల్లో భాగంగా జాతీయ స్థాయి ఉపన్యాస పోటీలను నిర్వహిస్తోంది. ఈ పోటీలను కొన్ని జిల్లాల వారిగా విభజించి అందులో నిజామాబాదు, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, ఉమ్మడి జిల్లాల కేంద్రాలకు కలిపి నిర్వహించబడుతాయనీ,ఉమ్మడి జిల్లా యువజన అధికారి మూల రంజిత్ రెడ్డి శనివారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. ఆన్లైన్ ద్వారా ఈ పోటీలను ఈ నెల 20 న జరుపబడుతాయని అన్నారు. ఈ పోటీల్లో విజేతలు రాష్ట్రస్థాయికి ,రాష్ట్రస్థాయిలో గెలిచినవారు జాతీయస్థాయి పోటీలకి ఎంపిక అవుతారని చెప్పారు. జాతీయ స్థాయిలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రెండు లక్షల నగదు, రెండో బహుమతి 1,50,000 ,మూడవ బహుమతి లక్ష రూపాయలు, ప్రోత్సాహక బహుమతులు ఇద్దరికీ 50 వేల చొప్పున ఇవ్వబడతాయన్నారు. పోటీలో పాల్గొనడానికి ఫిబ్రవరి 01, 2024 నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుంచి 25 సంవత్సరాల మధ్యలో ఉన్న వారు, మై భారత్ అనే కేంద్ర ప్రభుత్వ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే అర్హులని అన్నారు. భారత్ ను ప్రపంచ స్థాయి నాయకత్వ దేశంగా నిలబెట్టడం మరియు ఆర్థిక శక్తిని పెంచడంలో యువ పారిశ్రామికవేత్తల పాత్ర, ఆత్మ నిర్భర్ భారత్ నుంచి వికసిత్ భారత్ వైపు మన దేశ ప్రయాణంలో యువత పాత్ర , భవిష్యత్తును శక్తివంతం చేయడం, బాధ్యతాయుతమైన సమాజానికి మార్గం సుగమం చేసే యువత నేతృత్వంలోని కార్యక్రమాలు అనే అంశాలపై ఉపన్యసించవలసి ఉంటుందన్నారు. జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి పోటీలలో అభ్యర్థులు తెలుగు హిందీ లేదా ఇంగ్లీషులో మాట్లాడవచ్చుననీ,రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొందిన అభ్యర్థులకు పార్లమెంట్లో మాట్లాడే అవకాశం ఉంటుందనీ, జాతీయ స్థాయి పోటీలో పాల్గొనే అభ్యర్థులు హిందీ లేదా ఇంగ్లీషులో మాత్రమే మాట్లాడాలని తెలిపారు. న్యాయ నిర్ణేతల యొక్క నిర్ణయమే తుది నిర్ణయమని అన్నారు. న్యాయ నిర్ణేతలు సూచించిన నిడివిలోనే మాట్లాడాలని,అలాగే పైన సూచించిన అంశాలకు సంబంధించిన ఉపన్యాసం మాత్రమే ఇవ్వాలని సూచించారు. పోటీలలో పాల్గొనదలచిన జిల్లాల అభ్యర్థులు ఈ నెల 19 నాడు సాయంత్రం ఐదు గంటల లోపు www.mybharat.gov.in ద్వారా వారి వారి జిల్లాకు సంబంధించిన పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ పోటీలు 20 ఫిబ్రవరి 2024 ఉదయం 11 గంటలకు ఆన్లైన్ ద్వారా నిర్వహించబడతాయనీ, ఇతర వివరాలకు ఉమ్మడి మెదక్ జిల్లా కార్యక్రమ అధికారి జి.కిరణ్ కుమార్ 9963056730 ఆఫీసు సమయాల్లో సంప్రదించవచ్చునని అన్నారు.

# విజయ సంకల్ప బస్సు యాత్ర సన్నాహక

## సమావేశంలో ముఖ్య తిథిగా పాల్గొన్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24 వ తేదీన సంగారెడ్డి పట్టణానికి విచ్చేయుచున్న విజయ సంకల్ప బస్సు యాత్రను ఉద్దేశించి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు మాట్లాడుతూ బీజేపీ తలపెట్టిన విజయ సంకల్ప బస్సు యాత్ర ఈ నెల 24వ తేదీన మన కౌలంపేట గ్రామం గుండా ఏంట్రీ ఐయ్యి కంది మండల్ మీదుగా సంగారెడ్డి ఐబీ మీదుగా ఓల్డ్ బస్టాండ్ నుండి నర్సాపూర్ వెళ్తుందని పులిమామిడి రాజు తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేయాలని, స్వాగతోత్సవం అంగరంగ వైభవంగా ఉండాలని, యాత్ర వెళ్లే మార్గంలో ఫ్లెక్సీలు,తోరణాలు భారీగా ఏర్పాటు చేయాలని, కళాకారులతో, డప్పు వాయిధ్యాలతో, పూల వర్షం కురి పించాలని, మొబిలైజేషన్ భారీ ఎత్తున ఏర్పాటు చేయాలని దీనికి సంబందించిన కమిటీలను ఏర్పాటు చేయాలని పట్టణ అధ్యక్షులను, మండల అధ్యక్షులను కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ద్వారక రవి,జిల్లా కార్యదర్శి మురళీధర్ రెడ్డి, కౌన్సిలర్స్ కసిని వాసు, మందుల నాగరాజ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల పవన్, జనరల్ సెక్రటరీ రాకేష్ ఠాకూర్, ఎస్ సి మోర్చా అధ్యక్షులు యశ్వంత్, మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ మీనాగౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ అజయ్ గుర్రం, ఏం.శ్రీనివాస్, బొట్టు వెంకన్న, నర్సింలు, లింగమూర్తి, తిరుమల్, బొంగుల కవిత, పిట్టల రమేష్, రామకృష్ణ, గురునాథ్, ఎన్ సాయి కిరణ్, అనిల్, చిన్న, వెంకట్, గుణాకర్,తాలెల్మ రాము, సోమశంకర్ పాల్గొన్నారు.

# జిల్లాలో ప్లాస్టిక్ నియంత్రణ, మహిళల ఆరోగ్యం పై

## చేస్తున్న కార్యక్రమాలను అభినందించిన కేంద్ర ప్రభుత్వం







సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈనెల 16-17 తేదీలలో ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో కేంద్ర త్రాగునీరు మరియు పారిశుధ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జల జీవన్ , స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన జాతీయస్థాయి కార్యశాలలో , తెలంగాణ రాష్ట్రం నుండి సిద్దిపేట జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో వినూత్నంగా అమలు చేస్తున్నటువంటి ప్రత్యేకమైన కార్యక్రమాలు ఆయన స్టీల్ బ్యాంకు మరియు మహిళల రుతు చక్ర నిర్వహణ గాను అమలు చేస్తున్న ఋతు ప్రేమ కార్యక్రమాలను, క్షేత్రస్థాయిలో ఎ విధంగా అమలు చేయడం జరుగుతుంది, ముఖ్య ఉద్దేశాలు దీనివల్ల కలుగుతున్న పొందుతున్న ప్రయోజనాలను, ముఖ్యంగా స్టీల్ బ్యాంకుల వల్ల గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయవచ్చని, తద్వారా పర్యావరణ మరియు ఆరోగ్య పరమైన ప్రయోజనాలు పొందవచ్చునని, అలాగే జిల్లాలో మహిళల ఆరోగ్యం పట్ల రుతు ప్రేమ కార్యక్రమాల ద్వారా రుతుసరి ప్యాడ్స్ వాడకం తగ్గించి మెనుస్ట్రుల్ కప్పుల వినియోగాన్ని పెంచే ంతే ంన్నట్ల్ట తెలియపరిచారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా జిల్లాలోని గ్రామాలు సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా మరియు ఆరోగ్య గ్రామాలుగా ఎలా రూపుదిద్దుకుంటున్నాయో అదనపు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ప్రత్యేకంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. జిల్లాలోని అన్ని గ్రామాలలో, ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాలు, యువత విద్యార్థుల సహాయంతో, మరియు జిల్లా స్థాయిలో అన్ని శాఖలను సమన్వయం చేసుకొని ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ ద్వార ఈ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ రెండు రోజుల జాతీయస్థాయి కార్యశాలలో, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, అన్ని రాష్ట్రాల నుండి రాష్ట్రస్థాయి కమిషనర్లు మరియు ఎంపిక చేయబడిన జిల్లాల కలెక్టర్లు పాల్గొనడం జరిగింది, రాష్ట్రం నుండి పంచాయతీ కమిషనర్ స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని

### బి ఆర్ ఎస్ పార్టీ దుబ్బాక మండల అధ్యక్షులు భానాల శ్రీనివాస్



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్:నేడు సోమవారం రోజున ఉదయం 11:00గంటలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా దుబ్బాకలో కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి దుబ్బాక మండలంలోని ఎంపిపి జెడ్పీటీసీ వివిధ గ్రామాల సభ్యులు పి ఏ ఎస్ సి ఎ ఎం సి ఆత్మ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఎండోమెంట్ చైర్మన్ డైరెక్టర్స్, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్స్, 100 ఓట్లకు ఒక్క ఇన్చార్జులు, అనుబంధ సంస్థలు గల కార్యకర్తలు బి ఆర్ ఎస్ వై బి ఆర్ ఎస్ వి సోషల్ మీడియా ఇన్చార్జులు , మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచు లు, మాజీ ఎంపిటిసిలు , గతంలో వివిధ హోదాలో పనిచేసిన నాయకులు, యువజన నాయకులు ,ప్రజా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు సీనియర్ నాయకులు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నామన్నారు.

# పారిశుద్యం పనుల్లో విఫలమవుతున్న బొల్లారం పురపాలక సంఘం

జిన్నారం మేజర్ న్యూస్:బస్తీలు, రోడ్లు, వీధులు పరిశుభ్రంగా ఉండాలంటే సఫాయి కార్మికులు శ్రద్ధతో పని చేయాలి, జనాభాకు సరిపడే పారిశుధ్య కార్మికులు ఉండాలి ఈ పని జరగాలంటే వీరిని నడిపించే పురపాలక సంఘం కమిషనర్ భాధ్యతగా పనిచేయాలి.కానీ బొల్లారం పురపాలక సంఘం కు చెందిన జనాభాకు సరిపడే పారిశుద్ధ్య కార్మికులు లేక బీసీ కాలనీలో పరిశుద్యం పడకేసిందని స్థానిక ప్రజలు తెలిపారు. వీధులు, డ్రైనేజీలు, రోడ్లు వూడ్చేవారు లేక చెత్తతో బీసీ కాలనీ మొత్తం చెత్తతో గబ్బు లేచిపోతున్నాయని స్థానికులు వాపోయారు.వార్డులలో ఎప్పుడైనా ఎమ్మెల్యే లేదా ఉన్నత అధికారుల పర్యటన ఉంటేనే ఆ ప్రాంతాన్ని శుభ్రంగా చేస్తారని స్థానికులు అన్నారు. లేకుంటే చెత్తను ఎత్తే వారే ఉండరని పలువురు తెలిపారు.ఈ విషయంపై పురపాలక సంఘం కమిషనర్ కి ఎన్నోసార్లు వినతి పత్రాలు సంప్రదింపులు జరిపిన ఫలితం లేదని తెలిపారు.బీసీ కాలనీలో చెత్తను ఎత్తే వారు లేక గుట్టల్లా చెత్త పేరుకుపోయింది అని చెప్పారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ కళ్ళు తెరిచి పారిశుద్యం పై దృష్టి పెట్టాలని పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పెంచాలని స్థానికులు వెల్లడించారు. విధులను నిర్వర్తించడంలో విఫ్లమవుతున్న పారిశుద్ధ్య కార్మికులు వారిపై ఉండే వార్డు ఆఫీసర్లపై సమగ్ర సమాచారాన్ని మున్సిపల్ కమిషనర్ సేకరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బొల్లారం పురపాలక సంఘంలో లక్ష పైన జనాభా ఉన్న ప్రాంతంలో తక్కువగా ఉన్న పారిశుద్ధ్య కార్మికులను వెంటనే భర్తీ చేయాలని స్థానికులు కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు.





# స్వేచ్ఛ తెలంగాణ ఆధ్వర్యంలో స్వేచ్ఛ గొంతుక ప్రాజెక్ట్ అభివృద్ధి

**- ఇది ఒక తెలుగు వాయిస్ అసిస్టెంట్ - కంప్యూటర్లు, ఫోన్లలో తెలుగు భాషలో మనుషులు వలె మాట్లాడేలా శిక్షణ**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : తెలుగు భాషలోని స్థానిక యాసలను సంగ్రహించాలన్న ఉద్దేశంతో స్వేచ్ఛ తెలంగాణ స్వేచ్ఛ గొంతుక ప్రాజెక్ట్ ను రూపొందించింది. స్వేచ్ఛ తెలంగాణ సంస్థ మొట్టమొదటి సారి తెలుగు ఆపరేటింగ్ సిస్టమ్, ఏఐ చందమామ కథలను రూపొందించింది. ఇది రెండో ప్రయత్నం. తెలుగు వాయిస్ అసిస్టెంట్‌ను అభివృాఎద్ధి చేయడానికి, ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఈరోజు ఏఐ తెలుగు కచేరీ గచ్చిబౌలి లో నిర్వహించారు. గాయకుడు, స్వరకర్త రామ్ మిరియాల కచేరీలో పాడతారు. స్వేచ్ఛ గొంతుక ప్రాజెక్ట్ అనేది తెలుగు భాషలో కంప్యూటర్లు, ఫోన్లు మనుషుల్లా మాట్లాడేలా శిక్షణ ఇచ్చే కార్యక్రమం. ఫిబ్రవరి 2024 చివరి నాటికి పది వేల గంటల వాయిస్ డేటాను సేకరించే లక్ష్యంతో ఉంది. ఎవరైనా తమ వాయిస్‌ని ఇవ్వవచ్చు, తెలుగులో తదుపరి తరం ఏఐకి శక్తినిచ్చే డేటాసెట్‌ను రూపొందించడంలో సహాయపడినట్టు అవుతుంది. ఈరోజు జరిగే ఏఐ తెలుగు కచేరీ కి ఫ్యామిలీ అంతా యాభై తెలుగు వాక్యాలను రికార్డ్ చేయడం ద్వారా కచేరీకి టికెట్ లభిస్తుంది. ఇవన్నీ మార్చి 2024 చివరి నాటికి జరిగే స్వేచా ఏఐ డేస్ కాన్ఫరెన్స్‌లో ప్రదర్శించనున్నారు. ఉచిత సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ మోడల్‌తో స్థానికులకు గ్లోబల్ సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అందించడం స్వేచ్ఛ తెలంగాణ లక్ష్యం. ఇది మీడియా, టెక్నాలజీ కమ్యూనిటీలో గణనీయమైన పురోగతిని సాధించింది. తెలంగాణ అంతటా వివిధ కళాశాలల నుంచి ఏఐ చందమామ



కథలు డేటాథాన్‌లో ఎనిమిది వేల మందిని నిమగ్నం చేసింది. జనవరి 6, 2024న బాహుబలి సినిమా నిర్మాత శోభు యార్లగడ్డ మా స్వేచ్ఛ ఏఐ చందమామ కథల భాషా నమూనాను ప్రారంభించారు.

# మూడుముళ్ల బంధం.. ఏడుతరాల అనుబంధం

## శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ నేజర్ న్యూస్ : వివాహం ప్రతి మనిషి జీవితంలో ఒక ఆనిర్వ చనీయ మని, మూడుముళ్ల బంధం.. ఏడుతరాల అనుబంధం అని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసి పాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో శంభీపూర్ నివాసులు అర్కల సురేష్ ముదిరాజ్ కుమార్తె వివాహ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవస్థ బలోపేతంగా ఉండడానికి పునాది పరిణయం

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుందిగల్ మేజర్ న్యూస్ : కుటుంబ వ్యవస్థ బలోపేతంగా ఉండడానికి పునాది పరిణయమని, తరాలు మారిన, ఆర్థిక అంతరాలు పెరిగిన పెళ్లి వేడుక ప్రాధాన్యం మాత్రం మారలేదని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, పార్టీ శశ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కిస్‌వాహ్ జ్యువెల్లరి షాప్‌లో దోపిడికి పాల్పడిన నిందితులను అరెస్ట్

**నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు**

**నిందితులనుంచి రూ.24లక్షల విలువైన అభరణాల స్వాధీనం**





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు నిందితులుకల్సి కిస్‌వాహ్ జ్యూవెల్లరి షాప్ నిర్వాహకులను బెదిరించి,జ్యువెల్లరి వస్వువులను దొంగిలించిన నిందితులను కేవలం 16 గంటల్లోనే కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,సౌత్ -ఈస్ట్ టీమ్ పోలీసులుకల్సి నిందితులను అరెస్టుచేసి,వారి వద్దనుంచి రూ.24లక్షల విలువైన జ్యువెల్లరి వస్తువులను ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి టాస్క్‌ఫోర్స్ సౌత్-ఈస్ట్ జోన్ డి.సి.పి. జానకీ ధరావత్ తెలిపిన వివరాల ప్రకారం....కొంపల్లి స్కై గార్డెన్‌కు చెందిన నజీమ్ అజీజ్ కొటాడియా (36),జీడిమెట్ల సుభాష్‌నగర్ ప్రాంతంలో ఉంటున్న షౌకత్ రైనీ (19),వారీస్ (18)లు స్నేహితులు. ఏ-1 వ్యాపారికాగా, మిగతా ఇద్దరు రాపిడో రైడర్‌గా పనిచేస్తుంటారు. ఈ ముగ్గురుకల్సి మలక్‌పేట్‌లోని అక్బర్‌బాగ్‌వద్దగల కిస్‌వాహ్ జ్యువెల్లర్స్ షాప్‌లో చాకచక్యంగా చోరవడి,షాప్ నిర్వాహకులను కత్తులతో బెదిరించి,విలువైన జ్యువెల్లరీలను దొంగిలించి పరారయ్యారు. దీంతో షాప్ యాజమాని నేరుగా చాదర్‌ఘాట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,సౌత్-ఈస్ట్ జోన్ టీమ్,చాదర్‌ఘాట్ క్రైమ్ టీమ్‌ల బృందంకల్సి సి.సి.కెమెరాలద్వారా పూర్తి సమాచారాన్ని సేకరించి, ధర్యాప్తును ప్రారంభించగా, తప్పించుకుని పరారయిన ముగ్గురు నిందితులను కేవలం 16 గంటల్లోనే పట్టుకుని,వారివద్దనుంచి సుమారు రూ.24లక్షల విలువైన బంగారు అభరణాలు, సిల్వర్ అభరణాలు, మూడు ద్విచక్రవాహనాలు, రెండు సెల్‌పోన్లు,రెండు ఫెస్ మాస్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. జానకీ ధరావత్ తెలిపారు. ఈ దాడిలో టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాస్‌రావు, సౌత్-ఈస్ట్ జోన్ అదనపు డి.సి.పి. జి.మనోహర్,మలక్‌పేట్ డివిజన్ ఏ.సి.పి. జి. శ్యామ్‌సుందర్, టాస్క్‌ఫోన్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదాబాబు,చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ వై. ప్రకాష్‌రెడ్డి, అదనపు ఇన్‌స్పెక్టర్ జి. సంజీవ్,ఎస్.ఐ. పి. సాయిరామ్,ఎం. అనంతచారి తోపాటు పోలీసులు మహ్మద్ ఇమ్రాన్,పి.ఎన్.శ్రీకాంత్,నయీామ్ ఖాన్,అభిషేక్, యూసుఫ్,శుభాకాంత్ రెడ్డి,సౌత్-ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ టీమ్ పాల్గొన్నారు.

# దావంగెరె షుగర్ కంపెనీ లిమిటెడ్ క్యు3 24లో అద్భుత లాభాలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: షుగర్, సస్టైనబుల్ పవర్ మరియు ఇథనాల్ సొల్యూషన్స్లో అగ్రగామిగా ఉన్న దావంగెరె షుగర్ కంపెనీ లిమిటెడ్, 2023 డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల అన్డిట్ చేయని ఆర్థిక ఫలితాలను 14 ఫిబ్రవరి 2024న జరిగిన బోర్డు సమావేశంలో ఆమోదించింది. గత త్రైమాసికంతో పోలిస్తే, దావణగెరె షుగర్ కంపెనీ లిమిటెడ్ మొత్తం ఆదాయంలో గణనీయమైన 190% పెరుగుదలను సాధించింది, అదనంగా, వ్యర్థ మొలాసిస్ కిణ్వ ప్రక్రియను ద్రవీకృాఎత కార్బన్ డయాక్సైడ్ మరియు డ్రై ఐస్గా మార్చడానికి ఛ 3 కోట్ల పెట్టుబడికి సి. ఓ 2 ప్లాంట్ను ప్రారంభించడాన్ని కంపెనీ బోర్డు ఆమోదించింది. 1970లో దాని ప్రారంభం నుండి, దావంగెరె షుగర్ కంపెనీ లిమిటెడ్ కర్ణాటకలోని కుక్కువాడలో దాని స్థానం నుండి అభివృాఎద్ధి చెందింది, ఇది నగరం యొక్క అభివృాఎద్ధిలో ముఖ్యమైన భాగం. ఇన్నోవేషన్ పట్ల నిబద్ధతలో భాగంగా, కంపెనీ తన ఉత్పత్తి పోర్ట్ఫోలియోను షుగర్కు మించి సస్టైనబుల్ పవర్ మరియు ఇథనాల్ సొల్యూషన్స్గా విస్తరించింది. దీని సమర్పణలు సాంప్రదాయం మరియు ఆధునికత యొక్క సామరస్య సమ్మేళనాన్ని ప్రతిబింబిస్తాయి, వినియోగదారులకు విభిన్నమైన అధిక-నాణ్యత ఉత్పత్తులను అందిస్తాయి. దాని రిఫైనరీ మరియు అధిక సామర్థ్యం గల ఇథనాల్ సదుపాయంతో, దావణగెరె షుగర్ ఫ్యాక్టరీ సుస్థిరతలో అగ్రగామిగా నిలుస్తుంది. జీరో వేస్ట్ గ్రీన్ ఎనర్జీ సూత్రాలకు దాని నిబద్ధతతో పాటు, కంపెనీ స్థానిక జీవనోపాధిని చురుకుగా ప్రోత్సహిస్తుంది మరియు గణనీయమైన ఉపాధి అవకాశాలను అందిస్తుంది. ప్రస్తుతం, దావంగెరె షుగర్ కంపెనీ లిమిటెడ్ దాని విస్తారమైన చక్కెర కర్మాగారంలో 6000 టి.వి.డి (రోజుకు టోన్ల చెరకు చూర్ణం) సామర్థ్యాన్ని కలిగి ఉంది. సుమారు 2,83,874 చదరపు అడుగుల విస్తీర్ణంతో, కంపెనీ షుగర్ యూనిట్ సామర్థ్యం పట్ల కంపెనీ అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది. అంతేకాకుండా, 6 లక్షల క్వింటాళ్ల చక్కెరను నిల్వ చేయగల ఐదు పెద్ద గిడ్డంగుల స్థాపన, అతుకులు లేని సరఫరా గొలుసును నిర్ధారిస్తూ పటిష్టమైన నిల్వ మరియు పంపిణీ సామర్థ్యాలపై దాని ప్రాధాన్యతను నొక్కి చెబుతుంది.

# ఘనంగా కుషాయిగూడ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



కాప్రా, మేజర్ న్యూస్,.. కుషాయిగూడ ఉన్నత పాఠశాలలో 1997-98లో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం కాటమయ్య ఫంక్షన్ హాల్లో సిల్వర్ జుబిలీ సమావేశం నిర్వహించారు. . అనంతరం ఆనాటి గురు వులు రమేశ్ రెడ్డి, ని ఘనంగా సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో రాము గౌడ్, శ్రీనివాస్, సుధాకర్, శ్రీకాంత్, పాండు, శ్రీధర్, రాజు, ఉపేందర్, రామకృాఎష్ణ రేడ్డి,శవ్రణ్, సంతోష్ ,శ్రీశైలం, వేణుగోపాల్ రెడ్డి, విజయ, పద్మ, అరవింద, కవిత, సుశీల, లలిత తదితరులు పాల్గొన్నారు..

# త్రిబుల్ ఆర్ లక్కీడ్రా బహుమతులు ప్రదానం

**● ఫస్ట్ ప్రైజ్ కారు, సెకండ్ ప్రైజ్ 4 బైకులు, థర్డ్ 20 కుట్టు మిషన్లు ● కస్టమర్ల సంతృప్తే మా ధ్యేయం : ఎండి దీనబంధు సాహూ**





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి ): త్రిబుల్ ఆర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2019లో ప్రారంభించి ప్రజల ఆధారాభిమానులతో అనతికాలంలోనే దిగ్విజయంగా ముందుకు దూసుకుపోతున్నది. ఈ నేపథ్యంలో ఎంబ్రాయిడింగ్ మిషన్లు కొనుగోలు చేసిన కస్టమర్లకు 2023వ సంవత్సరం దీపావళి పండుగ నుండి 2024వ సంవత్సరం సంక్రాంతి సీజన్ వరకు జరిగినటువంటి లక్కీ డ్రాలను ఈ నెల 14న ప్రకటించింది. ఈ మెగా ఫెస్టివల్ కార్యక్ర˘మాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళ నాడు అనేక ఇతర రాష్ట్రాలలో ఎంబ్రాయిడింగ్ మిషిన్లు కొనుగోలు చేసిన ప్రతి కస్టమరుకు లక్కీ డ్రా కూపన్లు ఇవ్వగా.. అన్ని రాష్ట్రాలకు సంబంధించిన లక్కీ కూపన్లను డ్రాలో వేసి లక్కీ డ్రా నిర్వహించి విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతిగా కారు శ్రీమతి సరిత హైదరాబాద్ తెలంగాణ స్టేట్ గెలుచుకుంది , రెండవ బహుమతిగా నాలుగు ఈ బైకులు, మూడవ బహుమతిగా 20 కుట్టుమిషన్లు గెలుపొందిన వారికి అందజేసినట్లు త్రిబుల్ ఆర్ స్మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దీనబంధు సాహూ వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ప్రసాద్ ల్యాబ్ లో తమ కస్టమర్లకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి ఎంపికైన టువంటి 25 మంది విజేతలకు బహుమతులు ప్రధానం చేసినట్టు తెలిపారు. మా కంపెనీ అభివృాఎద్ధికి తోడ్పడుతున్న కస్టమర్ దేవుళ్లకు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కూకట్ పల్లి బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని మూసాపేట్ వై జంక్షన్ వద్ద తమ ప్రధాన కార్యాలయంలో ఈ మెగా ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను భవిష్యత్ లో కొనసాగిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దీనబంధు సాహు, సంస్థ సీఈఓ గోపాల్ కృాఎష్ణ పాల్గొని లక్కీ డ్రా విజేతలకు బహుమతులు అందించారు.

**లక్కీ డ్రా విజేతలు వీరే.. :** 1. ప్రథమ బహుమతి : సరిత (హైదరాబాద్) 2. ద్వితీయ బహుమతి : దిగంబర్, లలిత, జయలక్ష్మి హాసన్, నాగేశ్వరావు 3. థర్డ్ ప్రైజ్ విన్నర్ : యామిని, లలిత సహా మొత్తం 20 మంది

## ప్రభుత్వ పాఠశాలలలో స్కావెంజర్లను నియమించాలి

**-పాతపెన్షన్ విధానం అమలు చేయాలి -ఈహెచ్ఎస్‌ని అమలు చేయాలి**

**-టీపీయూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 18) ఃప్రభుత్వ పాఠశాలలలో స్కావెంజర్లను నియమించాలని టీపీయూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో పారిశుద్ధ కార్మికులను నియమించి పాఠశాలల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. 317 జీవో ద్వారా స్థానికతను తుంగలో తొక్కి వేరే జిల్లాలకు బదిలీ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులను తిరిగి స్థానికత ఆధారంగా ప్రత్నామ్నాయ అవకాశాలు కల్పించి రంగారెడ్డి జిల్లాకు తీసుకురావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నెం 57 ద్వారా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు నోటిఫికేషన్ ఆధారంగా పాతపెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. కొత్త ప్రభుత్వ ఎన్నికల మానిఫెస్టో అమలులో భాగంగా సీపీఎస్ విధానం రద్దు చేసి రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానం అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక భద్రత కల్పించాలని అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రైవేట్ ఆసుపత్రులలో హెల్త్‌కార్డుల ద్వారా చికిత్స అందించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హెల్త్‌కార్డులు ఏ ఆసుపత్రులో కూడా అంగీకరించలేదన్నారు. కొత్త ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని ఈహెచ్ఎస్‌ని అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను సత్వరమే ప్రభుత్వం ప్రకటించాలని, పీఆర్సీ ఇవ్వాలన్నారు. న్యాయపరమైన వివాధాలను పరిష్కరించి మల్టిజోన్-లో నిలిచిపోయిన బదిలీలను, పదోన్నతులు అమలు చేయాలని కోరారు.

# 23 నుంచి తాజ్ కృష్ణలో ఆసియా జ్యెలరీ ఎగ్జిబిషన్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: దక్షిణ భారతదేశంలోని అత్యంత ఆకర్షణీయమైన సముచిత జ్యువెలరీ ఎగ్జిబిషన్లో ఒకటైన ఆసియా జ్యువెల్స్ షో 2024, హైదరాబాద్ నగరంలో 51 ఎడిషన్ను హైదరాబాద్లోని హోటల్ తాజ్ కృాఎష్ణ, బంజారాహిల్స్, హైదరాబాద్లో 23న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గ్రాండ్ జ్యువెలరీ ఫెయిర్ 23, 24, 25 తేదీల పాటు కొనసాగనుంది అని, ఈ షో ఒక ఎక్స్పో మొదటిసారిగా చాలా ప్రత్యేకమైనది, భారతదేశం అంతటా అత్యుత్తమ ఎంపిక చేసుకున్న ఆభరణాల నుండి ఎప్పుడూ చూడని సృాఎజనాత్మక మాస్టర్ పీస్ జ్యువెలరీ డిజైన్లను ఒకే పైకప్పు క్రింద ప్రదర్శిస్తుందని నిర్వాహకులు వెల్లడించారు .ఆసియా జ్యువెల్స్ షో అనేది ప్రత్యేకమైన మరియు హై-ఎండ్ ఫైన్ బ్రాండెడ్ బంగారం మరియు డైమండ్ ఆభరణాలను ప్రదర్శించే సముచిత కార్యక్రమం. ఈ ఈవెంట్లో ఫైన్ గోల్డ్ జ్యువెలరీ, డైమండ్ జువెలరీ, ప్లాటినం నగలు, సాంప్రదాయ ఆభరణాలు, వివాహ ఆభరణాలు, విలువైన రాతి ఆభరణాలు, కుందన్, జడౌ పోల్కీ నగలు వంటి కొన్ని తాజా సేకరణలను ప్రదర్శిస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ. హెచ్ఆర్ఎస్ మీడియా నుండి హరీష్ సచ్దేవ్ మాట్లాడుతూ ఆసియా జ్యువెల్స్ షో దేశంలో అత్యుత్తమ నగల ప్రదర్శనలకు ప్రసిద్ధి చెందింది, హ్యాండ్పిక్డ్ జ్యువెలర్స్, జ్యువెలరీ డిజైనర్లు, ట్రెండింగ్ ఫైన్-ఆభరణాల ప్రత్యేక షోకేస్ మరిన్నింటికి ప్రసిద్ధి చెందింది. రాబోయే వివాహ సీజన్ కోసం కాబోయే వరులు మరియు వధువుల కోసం మీ ఆభరణాల కోసం షాపింగ్ చేయండి లేదా ప్రీ-బుక్ చేయండి, ఇలాంటి ఫెయిర్లో కొన్ని ఉత్తమమైన నగలు, డిజైన్ మరియు విలువైన రాళ్లను ఒకే పైకప్పు క్రిందకు తీసుకువస్తుంది. దక్షిణ భారతదేశంలో నాణ్యమైన మరియు ప్రపంచ స్థాయి ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఇది సరైన గమ్యస్థానం. ప్రదర్శనలో బెంగళూరు, న్యూఢిల్లీ, ముంబై, జైపూర్, సూరత్ హైదరాబాద్లోని అగ్రశ్రేణి బ్రాండ్ల నుండి లగ్జరీ జ్యువెలరీ డిజైన్లు అన్ని బ్రాండెడ్ నగల కోసం అత్యంత ఆకర్షణీయమైన అద్భుతమైన ప్లాట్ఫారమ్ను సృాఎష్టిస్తున్నాయి.

## కరాటే పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం

**ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం**



యాచారం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): యాచారం మండలంలోని వివిధ పాఠశాలలు చదువుతున్న విద్యార్థులు అంతర్జాతీయ కరాటే పోటీలో పాల్గొని తమ ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈనెల 11న అంతర్జాతీయ కరాటే పోటీలు ఇండోర్ స్టేడియంలో నిర్వహించగా పోటీలో విద్యార్థులకు తమ ప్రతిభను ఘనపరిచిన వివిధ పాఠశాల విద్యార్థులు 4 గోల్డ్ మోడల్స్. 3 సిల్వర్ మోడల్స్ .3 బ్రౌన్స్ బ్రాంచ్ మోడల్స్ గెలుచుకున్నారు. గెలుపొందిన వారికి ఆదివారం బహుమతులను అందజేశారు. విజేతలకు మాస్టర్లు రాజశేఖర్. రోజా బహుమతులు అందజేశారు. వీరికి కరాటే నేర్పిస్తున్న మాస్టర్ రోజా సీనియర్. మాస్టర్ పయోనిర్ . కరాటే అసోసియేషన్ ట్ ఫౌండర్ రాజశేఖర్ అభినందించారు. ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరమని.. విద్యార్థులందరూ కరాటిపై దృాఎష్టి సారించాలని సూచించారు.

# ఉమర్‌ఖాన్‌కు పుట్టిన రోజు శుభకాంక్షలు తెలిపిన టిఎన్‌జిఓ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముజీబ్‌హుస్సేనీ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ .యూనియన్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఉమర్‌ఖాన్ పుట్టిన రోజును పురస్కరించుకుని జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమర్‌ఖాన్‌కు పుట్టిన రోజు శుభకాంక్షలు తెలిపి,కేక్‌ను తినిపించి,శుభాకాంక్షలు తెలిపారు. ఉమర్‌ఖాన్ నిత్యం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థిం చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం నాయకుడు టి. పర్వ తాలు,జి. రమణారెడ్డి, జిల్లా ప్రతినిధులు కె.ఆర్. రాజ్‌కు మార్, కె. శ్రీనివాస్, నరేష్‌కుమార్,బి. శంకర్, వైదిక్, శ్రీధర్ నాయుడు, మహ్మద్ అబ్దుల్ వహీద్, మిత్రులు రామకృష్ణారెడ్డి, మహ్మద్ కామ్రాన్ తదితరులు పాల్గొని ఉమర్‌ఖా న్‌కు జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలిపారు.

## చేవెళ్ల ఏసీపీని కలిసిన నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 18) ఃచేవెళ్ల నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ కిషన్‌గౌడ్ ఆదివారం చేవెళ్లలోని ఏసీపీ కార్యాలయంలో తంగడపలిల మాజీ సర్పంచ్ రాములు, నాయకులు సత్తయ్యగౌడ్, చంద్రయ్యగౌడ్, సుధాకర్, ఆలూర్ సోసైటి డైరెక్టర్ గోపాల్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# బీజేపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన పులిమామిడి రాజు





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కల్పగూర్ గ్రామానికి చెందిన నదర్ లక్ష్మణ్ కు మెదడులో రక్తం గడ్డ కట్టి ఆపరేషన్ ఐయి బాధ పడుతున్న కుటుంబాన్ని, అదేవిధంగా గంజి గూడెం కు చెందిన ముస్లిం అమ్మాయికి అపెండెక్స్ అయి ఆసుపత్రి నందు చేరిన కుటుంబాన్ని మరియు రేండ్లపల్లి గ్రామానికి చెందిన రాములు పొలం దగ్గర కాలు జారి పడడంతో వెన్నుపూస వెముక విరిగి ఆపరేషన్ చేసుకున్న వారిని ఈ రోజు సంగారెడ్డి జిల్లా బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు పరామర్శించి వారి కుటుంబాలకు మనో ధైర్యాన్ని అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సుధాకర్, మణికంఠ, నల్ల సాయి కిరణ్, అనిల్, గుణాకర్, చిన్న, వెంకట్, తాలెల్మ రాము, మునిపల్లి రమేష్, సోమశంకర్ మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసి ప్రధాన కార్యదర్శి



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గాండ్ల జనార్ధన్ కుమారుడు సందీప్ వివాహ వేడుకల్లో ఆదివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపిటిసి పందు రెడ్డి సంగేపు దుర్గారెడ్డి లాలు నర్సింలు మాజీ బంధుమిత్రులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

# శ్రీ మాణిక్ ప్రభు మందిరము 27వ బ్రహ్మోత్సవము మరియు 19వ దిండి ఉత్సవ ఆహ్వానము



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు మందిరము వారు నిర్వహిస్తున్న శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వాముల 27వ బ్రహ్మోత్సవము మరియు 19వ దిండి మహోత్సవ ఆహ్వాన పత్రికను బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులి మామిడి రాజుకు అందజేసిన ఆలకమిటీ సభ్యులు. ఈ కార్యక్రమము ఫిబ్రవరి 19వ తేది నుండి ప్రారంభ మై 23వ తేదీ రోజున ముగిస్తుందని, ప్రతి రోజు అఖండ నామ స్మరణ ఉంటుందని, ఈ కార్యక్రమము శ్రీ సద్గురు బబన్ రాజ్ మహారాజ్ చైనయాజి గారి పర్యవేక్షణలో శ్రీ గణపతి హవనము, మహాభిషేకము, హారతి, తీర్థ ప్రసాద వితరణ, మహా ప్రసాద వినియోగము జరుగుతుందని తెలియజేశారు. పులిమామిడి రాజు మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ఈకార్యక్రమంలో పి.దత్తు, ఎ. శివ చంద్ర, రాజేష్, యం. ప్రభు, యం. దిలీప్, ఎ. చిదానందం, కె నర్సింహారావు, విజయ్ కుమార్, బాంచ లక్ష్మయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# జహీరాబాద్ రూరల్ సిఐగా నవీన్ కుమార్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : జహీరాబాద్ రూరల్ సీఐ (వలయాది కారి)గా కే. నవీన్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈయన ఇప్పటివరకు సదాశివపేట సీఐగా పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. అలాగే ఇప్పటివరకు జహీరాబాద్ రూరల్ సీఐగా పనిచేసిన నోముల వెంకటేశం హైదరాబాద్ కి బదిలీపై వెళ్లారు. అనంతరం జహీరాబాద్ రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ కుమార్ కు పోలీస్ శాఖ సిబ్బంది తోపాటు పలువురు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కల్తీ కల్లు కలకలం



*మొదటిపేజీ తరువాయి...*

మిరుదొడ్డి / సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మామూళ్ళ ఎక్సైజ్ అధికారులకు మందు కల్లు ప్రజలకు అన్నట్లుగా ఉందనే విమర్శలు వెలువడుతున్నాయి. వివరాలలోకి వెళితే మండల కేంద్రంలో ఆదివారం రోజున గ్రామానికి చెందిన వ్యక్తి కల్లు సేవించడానికి కల్లు దుకాణానికి వెళ్లి సీసా తీసుకొని సేవించే ముందు సీసా అడుగు భాగంలో పరీక్షించగా అందులో ఎరుపు రంగు కనబడటం వల్ల ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాడు. దుకాణం యజమాని ని ప్రశ్నించగా వెంటనే దుకాణం యజమాని స్పందించిన వెంటనే సీసాను పడవోయడంతో చూపరులు అవాక్కయ్యారు. ఏమైంది అంటూ పలువురు ప్రశ్నించగా యజమాని ఏమి చెప్పకుండా దాటవేయడం పలు అనుమానాలు తావిస్తోంది. అధికారులు వెంటనే స్పందించి కల్లు కల్తీ కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్స్ వెలువడుతున్నాయి.

## ఎక్సైజ్ అధికారుల వివరణ

ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా ఆఫీస్ లో ఎవరూ లేరు నేను ఒక్కడినే ఉన్నాను నేనేమి చేయాలంటూ డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ చెప్పగా నీకు బాధ్యత లేదా అంటూ ప్రశ్నించగా విది లేక ఏమి చెప్పలేక సంఘటన జరిగిన దుకాణం వద్దకు వచ్చి చూసే సరికి కల్లు పడ బోసిన నీ విషయాన్ని గమనించి వెంటనే వెను తిరిగి ,పై అధికారులకు తెలియజేస్తానని చెప్పి వెళ్లి పోవడం జరిగింది. సీఐ వివరణ కోసం ఫోన్ ద్వారా ప్రయత్నించగా స్పందన లేదు.

# బర్దీపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ఝరాసంగం,మేజర్ న్యూస్: ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ లో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ గ్రామానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రెండు పనులకు రూ.4 లక్షల చొప్పున మంజూరు చేశారు. ఇట్టి పనులను ఆదివారం ప్రారంభించి చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,కోట ఆశన్న, సిద్దు పాటిల్, కోట వెంకన్న, ఉస్మాన్, మల్లయ్య స్వామి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే... ప్రభుత్వ ధ్యేయం



క రా డి న
వి ద్య న ం

కీలక రంగాలైన విద్య వైద్య రంగాల్లో విధ్వంసం చేశారన్నారు. ఆందోల్ నియోజకవర్గం లో గత రెండు నెలల నుండి అన్ని కేజీబీవీ మోడల్ స్కూల్ తో పాటు ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించడం జరిగిందన్నారు. పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు అవస్థలు పడుతున్నారని మంత్రి అవేదన వ్యక్తం చేశారు. టేక్మాల్ మండలంలో రోడ్లు అద్వానంగా ఉన్నాయన్నారు టేక్మాల్ మండలం లోని లింక్ రోడ్లు ప్రధాన రోడ్లను అభివృద్ధి చేయడానికి శంకుస్థాపన చేసినట్టుగా మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేస్తామని మంత్రి సందర్భంగా వెల్లడించారు. ఇప్పటికే బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారన్నారు వీటితో పాటు ఆరోగ్యశ్రీ పథకంలో సుమారు 18వందల రోగాలను నయం చేసే విధంగా 10 లక్షల రూపాయలతో ఉచిత వైద్యాన్ని, ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ విద్య వైద్యాన్ని ప్రతి పేదవారికి అందేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలకు నాణ్యమైన, ప్రమాణాలతో అందించడానికి, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని లక్ష్యంతో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లుగా మంత్రి ప్రకటించారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య రోడ్ల నిర్మాణం వ్యవసాయానికి అవసరమైన సహకారాన్ని, పెన్షన్లను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ అంబ దాసు రాజేశ్వర్, బిఇ ఖిబి అభివృద్ధి శాఖ అధికారి విజయ లక్ష్మి, ఆఓ -ఊ చందు నాయక్, రవీందర్ రెడ్డి తహాశీల్దార్, కృష్ణ. ప్రజా ప్రతినిదులు, జడ్పిటిసి సర్వని సరోజ. వైస్ ఎంపీపీ రాజు మంజుల. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్. జిల్లా కోప్షం సభ్యులు సయ్యద్ ఇస్సుబ్. మండల కోఆప్షన్ సభ్యులు షేక్ మజార్. సంగమేశ్వర్ గౌడ్. మహేష్ రెడ్డి. కిషోర్. సత్యం యాదయ్య. శ్రీధర్ అచారి. సాగర్ మండల ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వృద్ధాశ్రమంలో అన్నదానం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఎగోళ్ళ ముత్తవ్వ జ్ఞాపకార్థంగా మనుమల్లు బుర్ర మహేందర్,సురేష్,మరిపెల్లి హరీష్,హరికృష్ణ,అఖిల ఆదివారం గాగిల్లాపూర్ అన్నపూర్ణ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం,పండ్లు పంపిణీ కార్యక్రమంతో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు.